కామెడీకథ

# (దా)రుణ భారతం

''భూమి మీది నుండి కొన్ని వేల మైళ్ళు పైకి వచ్చేశాం మనం ఇప్పుడు'' చెప్పాడు స్పేస్‌క్రాఫ్ట్‌లోని 'నాసా'కి చెందిన సైంటిస్టు.

''అంటే అంతరిక్షంలోకి వచ్చేసినట్టేనా మనం?'' అడిగాడు మధుసూదనం.

వారిరువురూ, రోదసిలో తిరుగుతూ ఉన్నారు. 'మార్స్' గురించి అధ్యయనం చేయడానికి 'ఇస్రో' ఎన్నిక చేసి పంపింది మధుసూదనాన్ని ఇండియా తరపున.

మధుసూదనం, తన అత్తగారి ఊరైన రాజమండ్రి వెళ్ళాడుగాని, రాకెట్లలో ప్రయాణించి రోదసికెప్పుడూ వెళ్ళలేదు. అందుకే, ముఖం మీద వున్న మాస్క్ లోంచి ఎంతగా ఆసక్తిగా గ్రహాలూ, ఉపగ్రహాలూ ఏమైనా కనిపిస్తాయేమోనని చూస్తున్నాడు.

విచిత్రం!

మధుసూదనానికి అవేం కనిపించడంలేదు!

''గ్రహాలూ గట్రా కనిపిస్తున్నాయా బాసూ?'' అనడిగాడు నాసా సైంటిస్టుని.

''ఎందుక్కనిపించడం లేదు!? అదిగో మన మూన్. కొంచెం ఆ పక్కన అంగారకుడు...! ఏం? నీక్కనిపించడం లేదా?''

''నాకవేం కనిపించడం లేదేంటి మరి?'' నిరుత్సాహపడిపోయి, మరింత నిశితంగా, ఆకాశం అంచుల్లో వెదుకుతున్నాడు మధుసూదనం. కొన్ని నిమిషాల తర్వాత కనిపించాయతనికి!

గ్రహాలు కావు.

ఆంధ్ర రాష్ట్రంలో పెరిగిన కరెంటు ఛార్జీలకు సంబంధించిన వివిధ శ్లాబులు!!

ధగధగ మెరుస్తూ, భగభగ మండుతూ కనిపిస్తున్నాయి- సూర్యగోళాన్ని మించిపోయే యమహీట్‌తో!

మధుసూదనం, ఆ 'ధగధగ'ని తట్టుకోలేనట్టు తల విదిలించాడు. ఇంకాస్త ముందుకు వెళ్ళి చూశాడు.

అక్కడ-

ఇటుక రంగులో కనిపిస్తోంది ఒక స్థూపాకారం! అది వంటగ్యాసు సిలిండర్ అని గుర్తుపట్టాడు! దానికి కట్టివుంది ఒక ట్యాగ్. దానిమీద దాని ధర పెద్ద పెద్ద అక్షరాల్తో రక్తం రంగులో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది!!

రాకెట్లో కూర్చుని ఉన్నా కూడా, మధుసూదనం గుండెల్లో రైళ్ళే పరిగెట్టాయి. పక్కకు చూస్తే రైలు ఛార్జీలు కూడా దర్శనమిస్తాయేమోనని కళ్ళు మూసేసుకున్నాడు. తెచ్చుకున్న ఆక్సిజన్ అర్ధాంతరంగా ఐపోయినట్లు ఉక్కిరి బిక్కిరైపోయాడు.

అతను పెట్టిన కెవ్వుమన్న కేక రోదసిలో, డీటీయస్ ట్రాక్‌లో వినపడ్తోంది! స్పేస్ క్రాఫ్ట్‌లోంచి జారిపోయాడు! గిరగిరా తిరుగుతూ, స్వర్ణాంధ్రప్రదేశ్ భూభాగం మీద ధభ్‌మని పడిపోయాడు!!

★ ★ ★

పక్కలో పవర్‌ఫుల్ ఆర్డీయక్స్ పేలినట్టు ఉలిక్కిపడి లేచింది నీలవేణి. ఇల్లంతా కటిక చీకటి. పక్కన పడుకున్న భర్త మలేరియా పేషెంట్‌లా వణకడం చీకట్లో కూడా తెలుస్తోంది!

''ఏమండీ? ఏమైంది? ఎందుకలా కెవ్వున అరిచారు?'' తట్టి లేపింది భర్తను.

ఉలిక్కిపడి, చటుక్కున లేచాడు మధుసూదనం.

వొళ్ళంతా తడిమి చూసుకుంటూ, ''ఏంటి దెబ్బలేం తగల్లేదా? రక్తమేది?'' అని గొణిగాడు.

''దెబ్బలేంటండీ?''

''పడ్డానుగదా!''

''పడ్డారా. ఎక్కడ్నుంచీ? మంచం మీదే ఉన్నారుగా?''

''మంచం మీంచి కాదు. అంతరిక్షం నుంచి...''

నీలవేణి ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెట్టింది.

అప్పుడు చెప్పాడు మధుసూదనం తనకొచ్చిన ఆ భయంకరమైన కల గురించి. అంతా విని భర్తతో అంది నీలవేణి. ''కరెంట్ ఛార్జీలు పెరిగిపోయాయని చెప్పి, బెడ్‌లైట్ కూడా వేయనీకుండా ఇలా కటిక చీకట్లో పడుకుంటున్నాం. అందుకే ఇలాంటి పిచ్చిపిచ్చి కలలొస్తున్నాయి. లైటూ, ఫానూ వేస్తానుండండి కాసేపు''

★ ★ ★

పీట వేసుకుని భోజనానికి కూర్చున్నాడు మధుసూదనం.

వంటగదిలోంచి పాత్రల్ని తీసుకొచ్చి, అతనికెదురుగా పెట్టిన ఒకావిడను చూసి 'ఈమెవరు? నీలవేణేది?' అనుకున్నాడు మధుసూదనం. నల్లగా, వికారంగా ఉందామె. అంతకు ముందెప్పుడూ చూళ్ళేదు. పక్కపోర్షన్‌లో పనిపిల్లేమోనని ఇంకోసారి నిశితంగా చూశాడు. ఊహూ కాదు.

'ఈవిడెవరై ఉంటారబ్బా' అనుకుంటూ, క్వశ్చన్‌మార్క్ ముఖంతో, ఆమె వైపే చూస్తున్నాడు. ఇహ ఎంతకీ తట్టక ''నీలూ...'' అంటూ భార్యకోసం కేకవేశాడు.

ఆ కేకకి అదిరిపడి అతని వైపు చూసింది ఆ నల్లటావిడ. చూసి, ముఖం చిరాగ్గా పెట్టి ''ఎందుకలా అరుస్తారు. ఎదురుగానే ఉన్నానుగా'' అంది.

రూపం అపరిచితంగా ఉన్నా, గొంతు తన భార్యామణిదే అని గ్రహించి అవాక్కైపోయాడు.

''నువ్వా? ఏంటీ వేషం? కాటుక కళ్ళకు మాత్రమే పెట్టుకోవాలి. క్రీమ్ రాసుకున్నట్టు, ముఖమంతా అలా పూసేసుకోకూడదు'' అన్నాడు.

అది విని కొంచెం కోపంగా భర్త వంక చూసింది నీలవేణి.

''ఊఁ, నా మొహానికి కాటుకొక్కటే తక్కువ. ఇది కాటుక కాదు మహానుభావా! గ్యాస్ ధర పెరిగిపోయిందని కట్టెల పొయ్యిలో వంట చెయ్యమని ఆజ్ఞ జారీ చేశారుగా. దాని ఎఫెక్ట్సు...!'' విశదీకరించి చెప్తూ, చూపుడు వేల్తో తన ముఖం మీది మసిని కొంచెం అంటించుకుని ''ఇదిగో చూడండి'' అంది ఆ వేలును తని ముఖం వైపు జరిపి!

★ ★ ★

చొక్కా, ప్యాంటూ తొడుక్కుని, ఆఫీస్‌కి బయల్దేరుతూ భార్యతో చెప్పాడు మధుసూదనం- ''వెళ్ళొస్తాను నీలూ...'' అని.

భర్తవైపు చిరునవ్వుతో చూసి, వెళ్ళిరండన్నట్టుగా తలూపింది.

చెప్పులు వేసుకుని బయల్దేరుతున్న భర్తతో ''ఏవండీ...! స్కూటర్ తాళాలు...'' అంటూ పిలిచి తాళాన్ని అందించింది నీలవేణి.

ఉన్నది మోపెడే అయినా స్కూటర్ అని రిఫర్ చేస్తుందామె. మధుసూదనం ఆ తాళాన్ని

అందుకోకుండా, వద్దన్న ట్లు తలూపి సైకిల్ దగ్గ కు వెళ్ళాడు.

సైకిల్ స్టాండ్ తీ ,, ''స్కూటరొద్దూ ం వొద్దూ, లీటర్ పెట్రో లెంతో తెల్సా?'' అన్నాడ .

''అయితే మా(త ం. అంత దూరం, సైకిల్పై ద వెళ్తారా?'' అడిగింది ల వేణి.

''స్కూటర్ మీద వెళ్తే, నా జీతం మొత్తం పెట్రో కే తగలెయ్యాల్సొస్తుం ). కనీసం కట్టెల పొం య్య కూడా వెలగదింట్లో'' చె ప్పి సైకిల్ ఎక్కి ఆఫీస్‌కి బయ ల్దే రాడు.

★ ★ ★

ఐదు కిలోమీట ర్ల దూరంలో ఉన్న ఆఫీ కి సైకిల్ తొక్కుకుంటూ వ చ్చే సరికి వొళ్ళంతా చెమట ఋ పట్టేశాయి మధుసూద నా నికి.

మెట్లెక్కుతుంటే కా పి క్కలు పట్టేశాయి. నొ ప్పి భరించలేక కొద్దిగా కుం టు తున్నట్లు నడుస్తూ వెళ్ళి న సీట్లో కూర్చున్నాడు.

''ఏంటోయ్ మధు , ఏంటా చమటలు? షర్టం తా తడిసిపోయింది?'' ఆ రా తీస్తున్నట్టు అడిగాడు సహో ద్యోగి చలం.

''ఏం లేదు. ఆఫీ కి సైకిల్ మీదొచ్చాను''

''అదేంటీ? ఈమధ్య గా కొత్తగా మోపెడ్ కొన్నావ్. రిపేరా?''

అదేం కాదన్నట్లు త లూపుతూ చెప్పాడు మధుసూదనం.

''ఈ పెట్రోలు రేట్లు తట్టుకోవడం నావల్ల కాదు. అందుకే పాతసైకిల్ బయటకు తీసాను''

★ ★ ★

ఒకానొక రాష్ట్ర ప్రభు త్వ ఆఫీస్‌లో గుమస్తా ఉద్యోగం చేస్తున్న మధుసూదనం, ఆకాశాన్నం టిన ధరల దెబ్బ తట్టుకో డానికి చేపట్టిన వివిధ రకాల పొదుపు చర్య లు కొన్నాళ్ళపాటు సాగాయి.



కట్టెల పొయ్యితో వంట చేసొచ్చాక కూడా లవేణిని గుర్తించగలగటం బాగానే అలవా టైంది. రాత్రిళ్ళు, చీకట్లో కూడా ఏ వస్తువు క్కడుందో సులభంగా గుర్తించగలిగే 'నైట్-విజనూ' వచ్చింది ఇద్దరికీనూ.

ఫ్రిజ్ ఆపేసి, కూరగాయల్ని తడిగుడ్డల్లో చుట్టడం లాంటి చిట్కాలు ఆచరిస్తోంది నీల వేణి.

ఫాన్లు ఆపేసి, చేత్తో విసనకర్రని ఊపుతూ కూడా గాఢమైన నిద్ర పోవడమనే నైపుణ్యం అల వడిపోయింది.

పద్మవ్యూహం లాంటి ట్రాఫిక్‌లో కూడా వొడుపుగా సైకిల్ తొక్కుకుంటూ, ఆఫీస్‌కి కా లంలో చేరుకోవడమూ అభ్యాసమైంది మధు సూదనానికి!

ఇలా ఉండగా ఓ రోజు ఉదయం, గంటలప్పుడు, పక్కింటివాళ్ళ పనిమనిషి మధుసూదనంతో చెప్పింది, ''మీకు వచ్చిందట. మా అయ్యగారు చెప్పి న్నారు''

పక్క పోర్షన్‌లో ఉంటున్న బ్యాంక్ ఫోనుంది. ఆఫీస్‌లో చలం ఒక్కడికే తెలు నంబరు. బహుశా అతనే చేసుంటాడు

గుమ్మడి రవీంద్రనాథ్

కుంటూ, పక్కింటికి వెళ్ళాడు షర్ట్ వేసుకుని.

ఫోన్ దగ్గరకు వెళ్ళి, రిసీవర్ చెవికాన్చుకుని ''హలో'' అన్నాడు.

''గుడ్ మార్నింగ్ మధూ'' అవతలున్నది తన కొలీగ్ చలం.

''ఏంటి చెప్పు''

''పేపర్ చూశావా?''

''పేపర్ తెప్పించడం మానేశాను. ఆఫీస్‌కొచ్చాక అక్కడ చూడ్డమే''

''ఆఫీస్‌లో పేపర్ చూస్తూ కూర్చుంటే నిద్రెప్పుడు పోతావ్?''

''నిద్రకీ నిద్రకీ మధ్య విరామమప్పుడు పేపర్ చూస్తాను''

''మాలాగా నువ్వు ఆఫీస్‌లో నిద్రపోవని తెల్సులే బాబూ. ఊరికే అన్నాను''

''సర్లే చెప్పు. ఏంటి?''

''నువ్వింక సైకిల్ మీద ఆఫీసుకి రానక్కర్లేదు...''

''సారీ! నేను ఆఫీస్‌లో నిద్రపోకపోవడమే కాదు, లంచాలు కూడా తీసుకోనని నీకు తెల్సు''

''బల్లకింద చేయి పెట్టడం అనే ప్రోగ్రామ్ గురించి నీకు ఉద్బోధించాలని కాదు నా ఉద్దేశం. కరెంటు ఛార్జీలు బా... గా తగ్గించేస్తున్నార్ట! అంతేకాదు. గ్యాసు, పెట్రోలు రేట్లు కూడా తగ్గిపోతున్నాయట. తగ్గడమంటే పెంచిన వాటిని తొలగించడం కాదు. అంతకంటే కూడా బాగా చౌక అవుతాయట!''

''.....''

''హలో, మధూ... ఏంటి మాట్లాడవ్? వింటున్నావా? హలో... హలో''

చలం చెప్పింది వినగానే మ్రాన్పడిపోయాడు మధుసూదనం. నోటమాట పెగల్లేదు.

రోదసిలోని రేట్లు నేలమీదకు దిగిపోతున్నాయన్న ఆ వార్త తాలూకు షాక్ ఎంత తీవ్రంగా అతన్ని తాకిందంటే, గుండెల్లో ఏదో కలుక్కుమన్నట్టు... నొప్పి పుట్టింది! అది క్రమేపీ పెరిగిపోతూ ఊపిరి పీల్చడానిక్కూడా అవాంతరంగా మారింది. అలాగే... క్రిందకి జారిపోయాడు.

పడక కుర్చీలో పేపర్ చదువుతున్న ఆ బ్యాంక్ క్లర్క్ దభీమన్న శబ్దం వినపడి, తన ఫోన్‌ని ఏమైనా క్రింద పడేశాడేమోనని కంగారుగా అటు చూశాడు. పడింది ఫోన్ కాదు, మధుసూదనం అని గ్రహించి, కంగారు పడకుండా, ఆ పేపర్ గానే లేచి, ''ఏమైందండీ'' అంటూ అతని దగ్గరకు వెళ్ళాడు.

★ ★ ★

హాస్పిటల్ బెడ్‌మీద పడుకుని వున్నాడు మధుసూదనం. పక్కన నీలవేణి, చలం ఉన్నారు. మధుసూదనం రక్తపోటు పరీక్షించిన డాక్టర్, వాళ్ళతో చెప్పాడు-

''బీపీ సాధారణ స్థాయికి వచ్చింది. ఇహ పర్లేదు. బాగా తీవ్రమైన షాక్‌కి గురవడం వలన ఇలా అయ్యింది. మైల్డ్ అటాకే. భయపడాల్సిందేమీ లేదు''

''థాంక్యూ డాక్టర్‌గారూ'' అంటూ నీలవేణి చేతులు జోడించింది.

''అసలేమైంది, ఏదైనా వినకూడని వార్తేమైనా విన్నారా ఆయన?'' అడిగాడు డాక్టర్.

దానికి చలం బదులు చెప్పాడు- ''వినకూడని వార్త కాదు డాక్టర్. కలల్లో కూడా వినలేం అనుకున్న వార్త!''

''ఏంటది?''

''విద్యుత్తూ, వంటగ్యాసూ, పెట్రోలూ బాగా చౌక అయ్యాయని చెప్పాను.''

ఆ మాట వినగానే డాక్టర్‌కి కూడా హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైంది. గుండెలమీద చేయి పెట్టుకుని చాలాసేపు సైలెంటైపోయాడాయన.

''అదేంటయ్యా బాబూ, ఈ మాట వింటుంటే నాకే హార్ట్ ఎటాక్ వొచ్చేట్టుంది. అలాంటి దారుణమైన వార్తలు హఠాత్తుగా చెప్తే ఎలా? 'ధరలు తగ్గాయి' అని చెప్పడం వేరు. ఏకంగా 'చవక' అంటే, తట్టుకోవడం కష్టమే మరి. అసలలాంటి కాస్ట్లీ జోక్ ఎందుకు చెప్పావ్?'' అడిగాడు డాక్టర్.

''ఈరోజు ఏప్రిల్ ఫస్ట్ కదా సార్! ఫూల్‌ని చేద్దామని...''

''భలేవాడివయ్యా'' అని నవ్వి చెప్పాడు డాక్టర్-

''మన ప్రభుత్వాలు తమ నైపుణ్యాన్నంతా ఉపయోగించి ప్రపంచ బ్యాంకు నుండి ధారాళంగా రుణాల్ని తీసుకుంటూ దా'రుణం'గా ధరల్ని పెడాపెడా పెంచుకుంటూ పోతున్నాయ్. సామాన్యుడి నడ్డిని చీపురు పుల్లల్ని విరిచినట్టు విరిచేస్తున్నాయి. ధరలనేవి ఎల్లవేళలా పెరగటమే గానీ, విరగడవమూ, తరగడవమూ అన్నది అత్యంత అసాధారణం. ఇహ, చౌక అనే పదం మన నిఘంటువుల్లోంచి దాదాపు పూర్తిగా చెరిగిపోయినట్లేనాయె. అలాంటిది, అంత దా'రుణ'మైన వార్త చెప్తే విని తట్టుకోవడం నిజంగా గొప్పే. ఒక రకంగా చూస్తే, ఈ అధిక ధరలే అతని ప్రాణాల్ని నిలబెట్టాయని చెప్పొచ్చు...''

''అదేంటి డాక్టర్. ధరలే అతని ప్రాణాల్ని నిలబెట్టాయంటారేంటి?'' అనడిగాడు చలం అర్థం కాక.

''ధరల బాధ తట్టుకోలేకేగా అతను రోజూ అన్ని కిలోమీటర్ల దూరం సైకిల్ మీద ఆఫీస్‌కి వెళ్ళొచ్చేవాడని చెప్పారు. ఆ 'వ్యాయామమే' గనుక లేకుంటే, మాస్సివ్‌గా వచ్చి ఉండేది గుండెపోటు. సైక్లింగ్ వలన గుండె కండరాలన్నీ గట్టిపడ్డాయ్''

''డాక్టర్‌గారూ, ఈ విషయం మన రాజకీయనాయకులకి తెలిస్తే, 'ధరల పెంపు' సరైనదే అని ఈవిధంగా కూడా సమర్థించుకుంటూ ప్రజల్ని మభ్యపెట్టేయగలరు. అంతేకాదు, ధరలు పెంచడం వలన ఇంత సౌకర్యం ఉందని తెలిస్తే దానిక్కూడా పన్నే, సర్వీస్ టాక్సో కట్టమంటారు!'' తన భయాందోళనల్ని వెలిబుచ్చాడు చలం.

దానికి డాక్టర్ నవ్వి ''కర్టెక్టే'' అన్నాడు.

అప్పుడు నీలవేణికొక సందేహం వచ్చి- ''డాక్టర్‌గారూ! మావారు స్పృహలోకొచ్చాక చలంగారు ఫోన్లో చెప్పిందంతా అబద్ధం అని తెలిస్తే, మళ్ళీ గుండెనొప్పి రాదుకదా?'' భయం భయంగా అడిగింది.

ఆ ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పలేదు ఆ డాక్టర్.

ఆయనేం చెప్తారో అని ఆత్రంగా ఎదురుచూస్తోంది నీలవేణి. చలం కూడా 'ఇప్పుడీ డాక్టర్ వేసే ఆస్పత్రి బిల్ చూస్తే కూడా అలాంటి ప్రమాదం లేకపోలేదు' అనుకుంటూ- డాక్టర్ సమాధానం కోసం ఎదురుచూస్తున్నాడు.

కానీ- అప్పటికే స్పృహలోకి వచ్చేసి, వీళ్ళ సంభాషణంతా వింటూనే ఉన్న మధుసూదనం మాత్రం నిర్వేదంగా చూస్తున్నాడు, ఆ ముగ్గుర్నీ!!

